15

# గతంలో జీవిస్తుండిన సంఘము

## (3:1-6)

ఇటీవల, ముప్పై సంవత్సరాలుగా నేను దాచిన ఒక పత్రికను చూడ తటస్థించింది. దానిలోని మాటలు దశాబ్దాల నాటి పాతవైనా, నా జీవితంలో ముఖ్యమైన సంఘటనలను జ్ఞాపకం తెచ్చింది: నేను నా భార్య జో ఆస్ట్రేలియాకు మిషినెరీలుగా వెళ్లాలా వద్దా అనే ఆలోచనలో ఉన్నాం. మాకు పుట్టిన పాప అంగీ మా చివరి బిడ్డ అని మాకు తెలిసింది. నా రెండు రచనలు ప్రెస్‌లోనుండి వచ్చాయి. భవిష్యత్తులో రచనా పరిచర్య ఉండే అవకాశాన్ని గూర్చి నేను తీవ్రంగా ఆలోచన చేయ మొదలుపెట్టాను. ఆ పత్రికలో ప్రచురింపబడిన విషయాలను నేను చదివినప్పుడు, నా నిరీక్షణలు, నా కలలన్నిటి విషయంలో నేనెలా విజయం సాధించానో ఓటమిపొందానో ఆలోచింపకుండ ఉండలేకపోయాను.

అలాగే, ఆసియాలోని ఏడు సంఘాలకు రాయబడిన ఉత్తరాలను మనం పరిశీలించి నప్పుడు, వారి విజయం, ఓటమి అనే వెలుగులో మన జీవితాలను తప్పనిసరిగా తూచుకోవలసి వస్తుంది. కాలంతో పాటు దుమ్ము కొట్టుకుపోయే ఉత్తర ప్రత్యుత్తరాలు కావు; అవి మన ఆత్మలను ప్రతిబింబింపజేసే జీవవంతమైన అద్దాలైయున్నాయి.

మన ప్రస్తుతపు స్టడీ అయిదవ ఉత్తరం, ఒకప్పుడు ప్రసిద్ధికెక్కిన సార్దీస్[1] పట్టణంలోని సంఘానికి రాసిన ఉత్తరం. సంపూర్తిగా స్థానిక సంఘానికి సంబంధించి – ఏ మంచీ చెప్పబడని ప్రత్యేకంగా సంశయాస్పదమైన రెండు సంఘాల్లో యిది ఒకటి.[2] అయినా కాని, కొందరు నమ్మకస్థులు ఎలాగో ఉన్నారు, మేలైనదేదో దానిని వారు చేయ ప్రయత్నిస్తున్నారు (3:4). మన పాఠంలో, ఈ ప్రత్యేకమైన జనులను వెలుగులో చూద్దాం.

### అతిశయించు జిల్లా (3:1ఎ)

పత్రిక యిలా ఆరంభమౌతుంది, "సార్దీస్‌లో[3] ఉన్న సంఘపు దూతకు [వర్తమాని కునికి] ఈలాగు వ్రాయుము" (1ఎ వ.).

ఏడు సంఘాలను గూర్చిన మన స్టడీలో యింతవరకు, అనుకూలంగా గాని, ప్రతికూలంగా గాని – స్థానిక సంఘాలు తాము నివసిస్తున్న సమాజాల వల్ల తరచుగా ప్రభావితం అవుతున్నట్టు మనం చూచాం. సంఘము సమాజాన్ని ప్రభావితం చేయాలి (మత్తయి 5:13–16), అయితే తరచుగా ఇది అడ్డం తిరుగుతుంది. దీనికి అతి పెద్ద ఉదాహరణ సార్దీస్ సంఘం. పట్టణంలోని లక్షణాలు సంఘం మీద ప్రభావం కనుపరచిన

మూడు సంగతులను చూద్దాం:

(1) *గత వైభవం అనే ఘన చరిత్ర సార్దీస్‌కు ఉంది.* ఆసియా (మైనర్)లోనే, అతి ప్రాచీనమైనదియు, అతి ఘనమైనదియునైన పట్టణాలలో సార్దీసు ఒకటి. క్రీ.పూ. 560లో, Croesus[4] క్రింద పురాతన దేశానికి అది రాజధాని నగరమైయుండింది. అసలు పట్టణం Tmolus పర్వతంమీద కట్టబడింది. ఆ పర్వతపు దిగువన బంగారపు యిసుకగల నది ప్రవహించుతూ, Croesusను ఐశ్వర్యవంతుడయ్యేలా చేసింది.[5] ధనానికి పుట్టుక స్థానం సార్దీస్సే.[6] నాణెముల ముద్రణను ఆరంభించిన తొలి అధికారపూర్వకమైన ప్రభుత్వం Croesusదే. పారసీక రాజైన మహా కోరెషు ఆ పట్టణాన్ని పట్టుకొన్నప్పుడు, రమారమి 120 కోట్ల విలువైన బంగారపు నాణెములను అతడు పట్టుకుపోయాడు. ఐశ్వర్యానికి మరో మూలం ఏమిటంటే మూడు తీర పట్టణాలను కలుపుతూ క్రాస్‌రోడ్స్‌లో ఆ పట్టణం ఉంది. మరియు పెద్ద రోడ్లు దాని లోపల భాగంలో ఉన్నాయి. ఆ రూపంగా అది ధనవంతమైన వర్తక పట్టణమయ్యింది.

(2) *అతి నమ్మకం గలిగిన చరిత్ర ఉన్న సార్దీస్.* Tmolus పర్వత శిఖరంమీద అసలు పట్టణం నిర్మించబడింది, అది సహజమైన దుర్గంగా రూపొందింది. విశాలమైన సారవంతమైన మైదానానికి 1,500 అడుగులకు పైగా దాని చరియ దాదాపు నిలువుగానున్న నునుపు అంచులుగలదైయుంది. పట్టణానికి ప్రవేశం యిరుకైన మార్గం గనుక కొద్దిమందియైనా దాన్ని కాపాడవచ్చు. అది ముట్టడించ జయింప శక్యము కాని స్థితిలో నిలుపబడింది.

పారసీక రాజైన కోరెషును అతడు జయించగలుగుతాడని ఒక దేవోక్తి తనకు చెప్పినట్టు రాజైన Croesus నమ్మాడు.[7] అతడు ఓడిపోయినప్పుడు, తిరిగి ముట్టడివేసి “జయింప శక్యము కాని” తన పట్టణానికి అతడు వచ్చి చేరుకున్నాడు. ఎత్తుగా మన్నుపోసి చేసిన బాట కాకుండ ఆ పట్టణంలోనికి వేరొక మార్గాన్ని కనుగొన్నవానికి బహుమానమిస్తానని కోరెషు చెప్పాడు. సార్దీస్ సైనికుని శిరస్త్రాణం జారి పడిపోయి పర్వతం అంచుగుండా క్రిందికి దొర్లడం ఒక పారసీక సైనికుడు చూచాడు. కొంత సేపటిలోనే, ఆ శిరస్త్రాణాన్ని తీసికొనడానికి సార్దీస్ సైనికుడు ఆ పర్వత దిగువన ప్రత్యక్షమయ్యాడు. సార్దీస్ సైనికుడు ఏటవాలుగా దిగి వచ్చాడంటే, పారసీక సైనికుడు ఎక్కగలడు గదా అని అతడు రీజనింగ్ చేశాడు. అతడు ఆ చోటును గుర్తించాడు. ఆ రాత్రి పారసీక సైనికుల చిన్న బృందం ఆ పర్వతాన్ని ఎక్కారు. సార్దీసీయుల మితిమీరిన నమ్మకం వల్ల – కోటకు కాపుదల లేకపోయింది – పట్టణం కూలిపోయింది.[8]

(3) *మొదటి శతాబ్దం ముగియ వచ్చేసరికి, సార్దీస్ గత వైభవంతో జీవిస్తుంది.* కోరెషు పట్టణాన్ని పట్టుకున్న తరువాత, సార్దీస్‌వారికి ఆయుధాలను తయారు చేసికొనే అనుమతి లేదు. తండ్రులు తమ పిల్లలకు తంతి వాద్యము మాత్రమే నేర్పించవచ్చు, నాట్యం నేర్పవచ్చు. వ్యాపారం చేసుకోవచ్చు. సార్దీస్‌వారు “నర్తకుల గుంపు సంగీతకారులు వ్యాపారులు” అని William Barclay పిలిచాడు.[9] తరువాత, క్రీ.శ. 17లో, ఆ పట్టణం భూకంపం వల్ల నాశనమయ్యింది. దానిని మళ్లీ నిర్మించినా గత వైభవాన్ని మాత్రం పొందలేదు. ప్రకటన 3:1–6 రాసే సమయానికి, సార్దీస్ గతంలో ఉన్నదానికంటే మూడో

స్థానంలో ఉంది.

సార్దీస్ సంఘం ఆ పట్టణ గుణగణాలను కలిగియున్నట్టు మనం కనుగొంటాం.

## అనుకూలమైన వర్ణన (3:1బి)

సార్దీస్ యొక్క లోపాలను ప్రభువు చూడకముందు, మొదట తానెవరైయున్నారో ఆ విషయాన్ని గుర్తింపజేశారు: "ఏడు నక్షత్రములును దేవుని యేడాత్మలును గలవాడు" (1బి వ.). ఉత్తరాలలో యిది మహా ఆదరణతో కూడిన వర్ణనయై ఉంది.[10] "యేడాత్మలు" అనే ప్రయోగం తొలుత 1:4లో కన్పించింది. అక్కడ అది పరిశుద్ధాత్మను సూచించినట్టు చెప్పుకున్నాం.[11] క్రైస్తవులను బలపరచుటకు వారి సహాయము కొరకు పరిశుద్ధాత్మను ఇచ్చినందున (అపొ. 2:38; 5:32; రోమా 8:11, 13, 26), క్రీస్తు దేవుని "యేడాత్మలు గలవాడని" చెప్పడంలో, ఆయన క్రైస్తవులను ఆదరించడానికి సంసిద్ధంగా ఉన్నట్టు సూచిస్తుంది. తన కుడిచేత "ఏడు నక్షత్రాలు" పట్టుకొని ఉండడం అనేది కూడా అదే సందేశాన్ని ప్రకటిస్తుంది. 1:16 ప్రకారం, యేసు తన కుడిచేత ఏడు నక్షత్రాలను పట్టుకున్నాడంటే, అది ఆయన బలమైన హస్తంతో ప్రజలను కాపాడగల శక్తిని సూచిస్తుంది.[12] (పేజీ 19 చూడు.)

సార్దీసు సంఘం ఏ విధమైన మెప్పు పొందకపోయినా, ఆదరణతో కూడిన ఈ సందేశంతో ప్రభువు ఈ ఉత్తరాన్ని ఎందుకు ప్రారంభించినట్టు? శోధనాకరమైన పరిస్థితుల్లో సయితం నమ్మకంగా ఉన్న "కొందరిని" (3:4) ప్రోత్సహించడానికే కాబోలు.

## బాధాకరమైన వ్యాధి నిర్ధారణ (3:1సి, డి, 2ఎ, సి)

ఎఫెసు, తుయతైర సంఘాల ఉత్తరాలు ఏ మాటలతో ఆరంభమయ్యాయో ఈ ఉత్తర సందేశం కూడ అదే మాటలతో ఆరంభమయ్యింది: "నీ క్రియలను నేనెరుగుదును" (1సి వ.).[13] "నీ క్రియలను నీ కష్టమును నీ సహనమును నేనెరుగుదును ..." అని ఆయన ఎఫెసు సంఘంతో అన్నారు (2:2). "–నీ క్రియలను, నీ ప్రేమను, నీ విశ్వాసమును, నీ పరిచర్యను, నీ సహనమును నేనెరుగుదును; నీ మొదటి క్రియలకన్న మీ కడపటి క్రియలు మరి యెక్కువైనవని యెరుగుదును" అని ఆయన తుయతైర సంఘాన్ని శ్లాఘించారు (2:19).

ఏడు ఉత్తరాలు వేరు వేరుగా పంపిణీ చేయబడలేదని గుర్తుంచుకో. స్థానిక సంఘం తన ఉత్తరాన్ని వినడానికి కూడివచ్చినప్పుడు, ఆ సభ్యులు మిగిలిన ఆరు ఉత్తరాలను కూడ వింటారు. అందువలన, సార్దీసులోని ఉత్తరం చదువక ముందు, నాలుగు యితర స్థానిక సంఘాల మెప్పును సార్దీస్‌లోని క్రైస్తవులు వినియుంటారు. ఎఫెసు, తుయతైర సంఘాలకు ఆయన పొగడ్తలతోపాటు, ఎన్ని కష్టాలున్నా, దాని విశ్వాస్యతను బట్టి స్ముర్న సంఘానికిని, ఆయన నామాన్ని వదలక గట్టిగా చేపట్టినందుకు పెర్గములోని సంఘానికిని ఆయన మెప్పునిచ్చారు. సార్దీసుకు కీర్తిగల గతమున్నందున, ప్రభువు వద్దనుండి దాని సభ్యులు బహు గొప్పగా పొగడ్తను ఎదురుచూచియుండవచ్చు. దానికి బదులుగా, కొందరు

ఉక్కిరి బిక్కిరయ్యేంతగాను, కొందరికి కోపం వచ్చేటట్లుగాను దేవుని కొలవడాన్ని వారు వినవలసి వచ్చింది. మూల పాఠంలో కేవలం ఆరు వాక్యాల్లో కొలవడం ఉంది. కాని బాధ కలిగించేలా చెప్పిన భాషను జీర్ణించుకోడం కష్టం: "జీవించుచున్నావన్న పేరు మాత్రమున్నది గాని నీవు మృతుడవే" (1డి వ.).

సంఘం "ఒక పేరును" "జీవిస్తున్నందుకు" గాను కలిగి ఉంది. ఆత్మ సంబంధమైన[14] సోదర చైతన్యానికి పేరు గాంచింది. ఆ స్థానిక సంఘాన్ని నీవు ఆదివారం దర్శించినట్టయితే – వారి దీర్ఘమైన ప్రార్థనలు, ఘనమైన పాటలు, గొప్ప ప్రసంగం, ప్రభురాత్రి భోజనాన్ని గొప్పగా ఆచరించడం, ధారాళమైన వారి కానుకలు – అన్నీ గమనించాక "ఈ సంఘం క్రీస్తుకొరకు సజీవమైయుంది" అనే భావన నీకు కలుగవచ్చు!

అయితే, నరులు చూచునట్టు దేవుడు చూడడు (1 సమూ. 16:7). ప్రభువు ఆ స్థానిక సంఘాన్ని "మృతమైనట్టు" ప్రకటించారు. "బ్రదుకుచుండియు చచ్చినదై యుండును" అని 1 తిమోతి 5:6 ఒక స్త్రీని గూర్చి చెప్పియున్నట్టే, – ఆ సంఘం ఆత్మ సంబంధంగా చచ్చింది. "చచ్చిన" అనే మాటను "వేరుచేయబడుట" అని నిర్వచించితే,[15] ఆత్మ సంబంధమైన మరణం దేవునినుండి యెడబాటైయుంటుంది (యెషయా 59:1, 2). ప్రభువుతో దాని సంబంధము సరిగా లేనిదైనందున, సార్దీస్‌లోని సంఘానికి వాడుక ఉంది, కాని మనుగడ లేదు, రూపముంది, శక్తిలేదు.

సార్దీస్ క్రైస్తవులను గూర్చిన దిగ్భ్రమకలిగించెడి యేసు మదింపును అభినందించ డానికి, తన దేహ బలాన్ని చూసుకుని గర్వపడే ఒక మనిషిని ఊహించుకుందాం. (అతన్ని మనం Mr. Jones అందాం). తన యౌవనంలో, జోన్సు బహు గొప్ప క్రీడాకారుడు, ఆరోగ్యవంతమైన తన పటాలను అతడు చూస్తూ ఉంటాడు. ఒకరోజు అతడు మామూలు చెకప్ కోసరం డాక్టరు దగ్గరకు వెళ్లాడు. పరీక్షలన్నీ పూర్తి అయిన తరువాత, పరీక్ష చేసే గదికి డాక్టరు తిరిగి వచ్చాడు. అతని కండ్లలోగుండా తేరి చూచి, "జోన్సుగారు, నీవు చావుకు సిద్ధంగా ఉన్నావు" అని డాక్టరు అన్నాడు. ఆ వ్యాధి నిర్ధారణ పరీక్షలు జోన్సుగారిని కదిలించలేకపోయినట్టే, సార్దీస్‌లో వారిని ఆత్మ సంబందమైన వ్యాధి నిర్ధారణ చలనం కలిగించియుండకపోవచ్చు.

"అపరాధములచేతను పాపములచేతను చచ్చిన"వారనే నిర్ధారణ (ఎఫెసీ. 2:1) పొందేవారిలో వీరు మొదటివారు కారు, చివరివారు కారు. ఒక ఆదివారపు ఉదయం – సాయంకాలం కూడికలో ముఖ్యమైన ఒక సభ్యుని అంత్య క్రియలను నడిపిస్తానని సువార్తికుడు ప్రకటించాడు. ఆ రాత్రి, సంభ్రమంతో కూడిన ఆరాధకులు సంఘ కట్టడానికి ముందు సమాధి పెట్టె ఒక దానిని చూసారు. సువార్తికుని ప్రసంగ సమయం వచ్చినప్పుడు, చనిపోయినవాని గూర్చి చెప్పే సాధారణమైన మాటలను అతడు మాట్లాడాడు. చివరిగా, "ఎవరు చనిపోయారా అనే విషయం మీరు ఆశ్చర్యపోతున్నారా, ఈ సమాధి పెట్టె ప్రక్కగుండా వెళ్లి చూడండి అని వారిని ఆహ్వానించాడు" అప్పుడు సభ్యులు బారులు తీరారు. వారి ముఖమే అందులో కనిపించేలా అక్కడ అద్దం అమర్చి ఉంది! స్థానిక సంఘానికి ఆత్మ సంబంధమైన ఉజ్జీవం కావాలి అని సువార్తికుడు అసాధారణ పద్ధతిలో తెలిపాడట (కీర్తన. 85:6; 119:25 చూడు).

భౌతిక మరణం రాబోతున్నదని నీవుగాని, నేనుగాని చెప్పబడినట్టయితే, దానికి నిదర్శనం కావాలని మనం కోరవచ్చు. తరువాత కొన్ని వచనాలు ప్రస్తావిస్తాయి లేక గుప్తం చేస్తాయి. నాలుగు ప్రత్యేకమైన చావబోయే వ్యాధి గురుతులు సార్దీస్ సంఘానికి ఉన్నట్టు ప్రభువు తెలుపుతారు:

(1) *కునుకుపాటు.* బలముగల వ్యక్తి ఏమీ చేసేదిలేక నిద్ర పోదలచుకున్నప్పుడు, డాక్టరును సంప్రదించడం అవసరం. "మేలుకో ... మని" ప్రభువు సార్దీస్‌కు సలహా యిస్తున్నారు (2ఎ వ.).

(2) *సోమరితనం.* చురుకుగా ఉండే వ్యక్తి మందంగా ఉన్నాడంటే, అట్టివారి యెడల మనం అక్కర చూపుతాం. ఒకప్పుడు సార్దీస్ క్రైస్తవులు బహు ఉత్సాహభరితులై ఉన్నారు, అయితే యిప్పుడు, "నీ క్రియలు నా దేవుని యెదుట సంపూర్ణమైనవిగా[16] నాకు కనబడలేదు ..."[17] అని క్రీస్తు అంటున్నారు (2సి వ.). గొప్ప కార్యాలతో వారు ప్రారంభించారు; అభిలాషను కోల్పోయారు; వారు దేనిని ముగించలేదు.[18]

(3) *నిర్విచారము.* తాను బాగుగా కన్పించడంలో అతిశయంగా ఉండే వ్యక్తి, అసహ్యంగాను, సంస్కారం లేకుండను ఉంటే, మనం హెచ్చింపబడినట్టుంటాం. 3:4ఎ లో యేసు యిలా అంటున్నారు, "అయితే తమ వస్త్రములను అపవిత్రపరచుకొనని కొందరు సార్దీస్‌లో నీయొద్ద ఉన్నారు."[19] "అపవిత్రపరచుకొనని" అంటే ఆకస్మికంగా ఏదో ఒలికినందున ఏర్పడిన మరక కాదు; ఉపయోగించిన గ్రీకు పదం అలాటిదాన్ని సూచించదు. బురద రుద్దుకొనడంవలన, బురదలో పొర్లాడడంవలన కలిగే అపవిత్రత.[20] "విగ్రహారాధకులైన తమ పొరుగువారికిని తమకును వ్యత్యాసం లేనట్టు" సార్దీస్‌లోని క్రైస్తవులు బ్రదుకసాగారు.[21] "లోకమాలిన్యమును అంటకుండ" తమ్మును కాపాడుకోవాలనే ఆజ్ఞ విషయంలో వారు పట్టింపులేకయున్నారు (యాకోబు 1:27).[22]

(4) *సులువుగా లొంగిపోవుట.* అంతరంగ భద్రతా విధానం చెడిపోయినప్పుడు, వ్యాధి నిరోధక శక్తి లోపించి వ్యాధికి గురి అయ్యే అవకాశముంది. ఆత్మ సంబంధంగా మాట్లాడితే సార్దీస్ సంఘంలో ఆలాటి పరిస్థితి ఉంది. ఆ సంఘానికి రాసిన ఉత్తరాన్ని మనం చదువుచుండగా, యితర స్థానిక సంఘాలు ఎదుర్కొన్నట్టి కష్టములు, శ్రమలు అందులో ప్రస్తావించబడినట్టు కన్పించవు: అబద్ధ బోధకులను వారు ఎదిరించవలసిన పరిస్థితి లేదు (2:2, 6, 14, 15, 20). అవిశ్వాసులైన యూదులచే వారికి హింస కలగడం లేదు (2:9; 3:9). వారు చెరసాలలో వేయబడలేదు (2:10). తమలో ఎవడును తమ విశ్వాసం నిమిత్తం చనిపోలేదు (2:13). వారికి శాంతి ఉంది – కాని అది సమాధికి సంబంధించిన సమాధానం.

వారింకా ప్రార్థన కోసం కలుస్తున్నారు. కాని వారిప్పుడు సంఘాన్ని గూర్చి ఘర్షణ లేని విశ్వాసాన్ని పంచుకున్నారు. వారు అన్యులతో హాయిగా సహజీవనం గడిపారు, వారెన్ వీర్స్బ్, "వారు నాశనమౌతున్న సాక్ష్యంతోనూ, క్షీణిస్తున్న పరిచర్యతోనూ ఉన్న యోగ్య జనులు" అని చెప్పాడు.[23] వారు, "మంచివారు, హాని కలిగించనివారు, ఆ చివరలో కలుసుకుంటూ ఉండే మత సమూహం వంటివారు" అని పరిగణించవచ్చు. వారు పాపాన్ని గూర్చి నిర్ద్వంద్వమైన సంధిని కుదుర్చుకున్నారు – కాబట్టి సాతాను

వారిమటుకు వారిని వదిలేసింది.

## తీవ్రోత్సాహం గల ప్రకటన (3:2ఎ, బి, 3)

సార్దీస్‌లోని సంఘం పోయే రోగంతో ఉంది, దాని మరణ సంబంధమైన సర్టిఫికేట్ సంతకం చేయకముందు ఆత్మ సంబంధమైన CPRను[24] ప్రభువు ప్రయత్నించనున్నారు. ఉద్రేకంతో కూడిన ఆయన విన్నపాన్ని ఆలకించు: "గనుక జాగరూకుడవై, చావనైయున్న మిగిలినవాటిని బలపరచుము"[25] (2 ఎ, బి వ.).

"మృతులుగా" ప్రభువు వారిని యింతకు ముందే ప్రకటించినందున, "చావనైయున్న మిగిలినవాటిని *బలపరచుము*" అని ఆయన వారికి వినిపించాడు. అది వారికి ఆశ్చర్యంగా ఉండవచ్చు. వారు చచ్చియు చావకుండ ఎలా ఉన్నారు? ఆరోగ్యంగా కనిపించే మనిషి మరియు స్పందన లేని వైద్యుడు అనే ఉదాహరణను వివరిస్తాను: "నీవు మృతుడవు!" అని కొద్దిసేపు ఆగి, "అయితే దీనికి కొత్త వైద్యం ఉంది ... అది ఒకవేళ సహాయపడవచ్చు" అని అన్నాడు. నా ఉదాహరణ పరిపూర్ణమైనది కాదనుకో, ఎందుకంటే, నిపుణుడైన వైద్యుడు, "మరొక అవకాశం ఉంది" అనడు. దానికి బదులు "నీవు నా మాట ప్రకారం చేస్తే – ఫలితం ఉంటుంది" అని అంటాడు.

సార్దీస్‌లోని సంఘంవారు చేయవలసిందేమి? మొదటిగా, మేల్కొల్పబడి, స్థితిని *ఎరిగి, గుర్తించాలి.* ప్రభువు యిలా అన్నారు, "జాగరూకుడవై,[26] చావనైయున్న మిగిలిన వాటిని బలపరచుము" (2ఎ వ.). ఆత్మ సంబంధమైన వారి స్థితికి వారు "మేల్కొనవలసి" ఉంది (ఎఫెసీ. 5:14; రోమా 13:11-14 చూడు), తమ గత మహిమలోనే జీవిస్తున్నట్టు వారు ఎరగాలి, ఆత్మ సంబంధమైన వారి అవసరతను వారు గుర్తించాలి. గతంనుండి నేర్చుకొనడం కోరదగిందే, కాని గతంలో *జీవించడం* అపాయకరం.

రెండవది, *జ్ఞాపకం చేసికొని, మననం చేసికొని, మారుమనస్సు పొందుము.* ప్రభువు యిలా అన్నారు, "నీవేలాగు ఉపదేశము పొందితివో యేలాగు వింటివో[27] జ్ఞాపకము చేసికొని[28] మారుమనస్సు పొందుము" (3ఎ వ.).[29] వారు పొందిన శ్లాఘ్యాన్ని వారు గుర్తుచేసికొంటున్నారు – వారు విన్న బోధను జ్ఞాపకం చేసికొనడానికి బదులు, విశ్వాసంలోని ప్రాథమిక సంగతుల యొద్దకు వెళ్లి వాటిని వారు జ్ఞాపకం చేసికొనవలసి యుంది. అప్పుడు వారు తమ తప్పిదముల విషయంలో మారుమనస్సు పొందగలుగుతారు అవసరమైన మార్పులు చేసికోగలుగుతారు!

ప్రభువు హెచ్చరికలను వారు అలక్ష్యం చేస్తే ఏమి జరుగుతుంది? ఆయన యిలా హెచ్చరించారు: "నీవు జాగరూకుడవై యుండనియెడల నేను దొంగవలె వచ్చెదను; ఏ గడియను నీ మీదికి వచ్చెదనో నీకు తెలియనే తెలియదు" (3బి వ.).[30] ఏటవాలుగానున్న పర్వత శిఖరాలను పారసీకులు ఎక్కి సార్దీస్‌వారిని అనుకొనని విధంగా పట్టుకున్నట్టే, ఆయనను ఎదురు చూడని సమయంలో యేసు వస్తారు. ఆయన రాకడకు సార్దీస్ సంఘం సిద్ధంగా లేకుంటే, ఫలితాలు బహు విపత్కరంగా ఉంటాయి.[31]

## పీడని ప్రయాసలోని శిష్యులు (3:4)

స్థానిక సంఘంలోని సమస్యలను బయటపెట్టి వాటి పరిష్కారాన్ని యేసు చూపినందున, జయించినవారికి వాగ్దానాలు చేస్తూ, ఆ సమయంలో ఆయన ఉత్తరాన్ని ముగించియుండవచ్చు. అయినా, ఆయన అలా చేయకముందు, నమ్మకమైన కొద్దిమంది అని నేను సూచించిన ఆ సంఘంలోని చిన్న గుంపుకు ఆయన ప్రత్యేకమైన గుర్తింపు యివ్వదలచారు: "అయితే తమ వస్త్రములను అపవిత్రపరచుకొనని కొందరు సార్దీస్‌లో నీయొద్ద ఉన్నారు" (4ఎ వ.).

దేవునికి ఎల్లప్పుడు నమ్మకమైన కొద్దిమంది ఉంటునే ఉన్నారు, భక్తిహీనతతో కూడిన దినాల్లో, దేవునికి నోవహును అతని కుటుంబం ఉంది. విగ్రహారాధనా దినాల్లో, దేవునికి అబ్రాహామును అతని సంతతియు ఉంది. సొదొమ గొమొర్రాలలో సయితం, "దేవునికి నీతిమంతుడైన లోతు ఉన్నాడు" (2 పేతురు 2:7). "జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునై యున్నది, దాని కనుగొనువారు కొందరే" అని ప్రభువు అన్నారు (మత్తయి 7:14). అలాగే సార్దీస్‌లో నమ్మకంగా నిలిచినవారు దేవునికి కొద్దిమంది ఉన్నారు.

"తెల్లని[32] వస్త్రములు ధరించుకొని నాతోకూడ సంచరించెను"[33]అని యేసు వాగ్దానం చేశారు (4బి వ.). యేసుతో "తెల్లని" వస్త్రములు ధరియించి సంచరించడం ఆయన విజయంలో పాలుపొందడమౌతుంది. యుద్ధాన్ని జయించిన తరువాత విజయోత్సవంతో రాజుతోపాటు తన సహచరులు పట్టణంలో ప్రవేశించడమును చిత్రించిన పటం అది (2 కొరింథీ. 2:14 చూడు).

యేసు యింకా వారిని గూర్చి యిలా అన్నారు, "వారు అర్హులు" (4సి వ.). ఆ "కొందరు" పరిపూర్ణులు అని దాని అర్థం కాదు, ఎందుకంటే అందరు ఎప్పుడో ఒకప్పుడు పాపం చేసినవారే (రోమా 3:10, 23), మనలో ఎవడును దేవుని దీవెనలకు అర్హులం కాము (ఆది. 32:10; లూకా 17:10 చూడు).[34] కాని, యిబ్బందికరమైన పరిస్థితులలో ధైర్యంగా పోరాడినవారిని అభినందించడానికి ఆయన ఈ మాటలను ఉపయోగించారు. మన చుట్టునున్నవారందరు – యితర క్రైస్తవులు సహా – అపనమ్మకస్థులుగా ఉన్నప్పుడు నమ్మకంగా జీవించడం అంత సులభమైన పని కాదు. నమ్మకమైన కొద్దిమందికొరకు దేవునికి స్తోత్రం!

ఈ లోకం ప్రమాణాలు దిగజారుతున్నప్పుడు, "దుర్జనులు ... అంతకంతకు చెడి" పోతున్నప్పుడు (2 తిమోతి 3:13ఎ), అనేకమంది తమ చేతులను చాచి మానుకుంటారు – కాని నమ్మకమైన కొద్దిమంది ఎల్లప్పుడు కొనసాగుతునే ఉంటారు. కొన్నిచోట్ల, వివాహపు వ్యవస్థ ముక్కలైపోతూ లైంగిక పాపం సహజమైపోడానికి అనేక కారణాలు, "నేను సహితం ఎందుకు ప్రయత్నించాలి?" నమ్మకస్థులైన కొద్దిమంది ఎల్లప్పుడు, "నేను క్రైస్తవుడను గనుక; అందుకే." అలక్ష్యము, ఆత్మ తృప్తి దేశాన్ని నింపినప్పుడు, అనేకులు విశాల మార్గాన, జనాభిమానంగల మార్గాన వెళ్లడం సులభమైనట్టు కనుగొంటారు – అయితే నమ్మకమైన కొందరు ఎల్లప్పుడు యిరుకైన మార్గానికి, ఒంటరి మార్గానికి కట్టుబడి

యుంటారు (మత్తయి 7:13, 14). నమ్మకమైన కొద్దిమందిని బట్టి దేవునికి స్తోత్రములు!

ప్రభువు సంఘంలో సయితం కొద్దిమంది నమ్మకస్థులు ఉంటూనే ఉంటారు; ఆరాధనా కార్యక్రమాలన్నిటికి హాజరయ్యేవారు, డబ్బులో అధికంగా యిచ్చేవారు, పనిలో ఎక్కువ భాగం చేసేవారు, బాప్తిస్మం పొందినవారిలోను, పునరుద్ధరింపబడినవారిలో ఎక్కువమందిని నడిపించినవారు. దేవుని సందేశంచే ప్రభావితం కానివారినిబట్టి కొన్నిసార్లు సువార్తికులే నిరాశపడుతుంటారు. "నీతికొరకు ఆకలి దప్పులు" గల కొందరిని వారు కనుగొన్నప్పుడు వారు కొంత ప్రోత్సాహం పొందుతారు (మత్తయి 5:6). నమ్మకమైన కొందరిని బట్టి దేవునికి స్తోత్రం!

## వాగ్దానంతో కూడిన ప్రకటన (3:5, 6)

సార్దీస్‌లోని అధిక సంఖ్యాకులకు పరిస్థితి నిరీక్షణ లేనట్టుందని క్రీస్తు చెప్పుతున్నారా? లేనే లేదు. వారు "మేల్కొని" "మారుమనస్సు" పొందితే (3:2, 3), నమ్మకమైన కొద్దిమందికి వాగ్దానం చేయబడిన దీవెనలు వారికి కూడ సొంతమౌతాయి: "జయించువాడు ఆలాగున తెల్లని వస్త్రములు ధరించుకొనును; జీవగ్రంథములోనుండి అతని పేరెంతమాత్రమును తుడుపుపెట్టక, నా తండ్రియెదుటను ఆయన దూతలయెదుటను అతని పేరు ఒప్పుకొందును" (5 వ.).

జయించువారికి, *ఆత్మ సంబంధమైన వస్త్రాలను* ప్రభువు వాగ్దానం చేశారు: "జయించువాడు ఆలాగున తెల్లని వస్త్రములు ధరించుకొనును" (5ఎ వ.).[35] నమ్మకస్థులైన కొందరికి యివే వస్త్రాలు వాగ్దానం చేయబడ్డాయి (3:4) – గొఱ్ఱెపిల్ల రక్తములో ఉదుకబడిన వస్త్రాలు (7:14).[36]

జయించినవారికి యేసు *గుర్తింపదగిన కొనసాగింపును* వాగ్దానం చేశారు: "జీవ గ్రంథములోనుండి అతని పేరెంతమాత్రమును తుడుపుపెట్టక" (5బి వ.), దేవుని నమ్మకస్థులైనవారి పట్టీ – జీవగ్రంథం (కీర్తన. 69:28; మలాకీ 3:16; హెబ్రీ. 12:23), లేఖనాలగుండా యిది ప్రస్తావించబడింది. ఇశ్రాయేలీయుల కొరకు మోషే దేవునికి విన్నపం చేసినప్పుడు, అతడిలా అన్నాడు, "అయ్యో నీవు వారి పాపమును ఒకవేళ పరిహరించితివా, లేనియెడల నీవు వ్రాసిన నీ గ్రంథములోనుండి నా పేరు తుడిచి వేయుమని బతిమాలుకొనుచున్నాననెను." అందుకు యెహోవా – "యెవడు నా యెదుట పాపము చేసెనో వాని నా గ్రంథములోనుండి తుడిచివేయుదును" (నిర్గమ. 32:32, 33). తమ సువార్త ప్రయాణాన్ని ముగించి డెబ్బదిమంది తిగిరి వచ్చినప్పుడు, యేసు వారితో యిలా అన్నారు, "అయినను దయ్యములు మీకు లోబడుచున్నవని సంతోషింపక మీ పేరులు పరలోకమందు వ్రాయబడియున్నవని సంతోషించుడి" (లూకా 10:20). తన "జత పనివారి పేరులు పరలోకమందు వ్రాయబడియున్నవని" ఫిలిప్పీ. 4:3లో పౌలు వ్రాశాడు. ప్రకటన 20లోని గొప్ప తీర్పు దృశ్యంలో, మనం యిలా చదువుతాం:

> మరియు గొప్పవారేమి కొద్దివారేమి మృతులైనవారందరు ఆ సింహాసనము ఎదుట నిలువబడియుండుట చూచితిని. అప్పుడు గ్రంథములు విప్పబడెను; మరియు

> జీవగ్రంథమను వేరొక గ్రంథము విప్పబడెను; ఆ గ్రంథములయందు వ్రాయబడి యున్నవాటిని బట్టి తమ క్రియలచొప్పున మృతులు తీర్పుపొందిరి. ... ఎవని పేరైనను జీవగ్రంథమందు వ్రాయబడినట్టు కనబడనియెడల వాడు అగ్నిగుండములో పడవేయబడెను (20:12–15).

"గొఱ్ఱెపిల్లయొక్క జీవగ్రంథమందు వ్రాయబడినవారే" పరలోకమందు ప్రవేశముగలవారై యుంటారు (21:27బి).[37]

మనం రక్షింపబడినప్పుడు (మార్కు 16:16), మన పేర్లు జీవగ్రంథమందు వ్రాయబడతాయి. అయినా, మనం అర్థం చేసికొనవలసిందేమంటే, ప్రభువుకు మనం నమ్మకంగా లేకుంటే, మన పేర్లు తుడిచిపెట్టబడతాయి! (యాకోబు 5:19, 20 చూడు.)[38]

చివరిగా, జయించినవారికి యేసు ప్రత్యక్షమైన ఒప్పుకోలును వాగ్దానం చేశారు: "నా తండ్రి యెదుటను ఆయన దూతల యెదుటను అతని పేరు ఒప్పుకొందును" (5వ వ.). తన భూనివాస కాల పరిచర్యలో, యేసు ఈ వాగ్దానం చేశారు:

> మనుష్యులయెదుట నన్ను ఒప్పుకొనువాడెవడో పరలోకమందున్న నా తండ్రి యెదుట నేనును వానిని ఒప్పుకొందును. మనుష్యుల యెదుట ఎవడు నన్ను ఎరుగనననునో వానిని పరలోకమందున్న నా తండ్రియెదుట నేనును ఎరుగనందును (మత్తయి 10:32, 33).[39]

తనయందు మన విశ్వాసాన్ని ఒప్పుకొని బాప్తిస్మం పొందినప్పుడు (అపో. 8:37–39; రోమా 10:9, 10), యేసు మన పేర్లను ఒప్పుకుంటారు, అయితే దానితో ఆయన వాగ్దానం అయిపోదు. ఆయన్ను ఒప్పుకొనడం గాని, కాదనడానికి గాని ఒక దినం గడవడం కష్టం కాదు. అందులో ప్రత్యేకించి యేసును కాదని చక్రవర్తి యాజమాన్యాన్ని ఒప్పుకోమనే ఒత్తిడి క్రిందనున్న మొదటి శతాబ్దపు క్రైస్తవులపట్ల యిది సత్యమైయుంటుంది. ఆయనను ఒప్పుకొనడంలో ధైర్యంగా కొనసాగితే, వారి పేర్లను పరలోకమందు ఆయన ఒప్పుకొంటూ ఉంటారు!

"సంఘములతో **ఆత్మ** చెప్పుచున్న మాట చెవిగలవాడు వినునుగాక" (6 వ.).

## ముగింపు

ప్రభువు యొక్క గద్దింపును (ఖండింపును) సార్దీస్‌లోని క్రైస్తవులు ఎలా తీసికొన్నారో మనకు తెలియదు. వారి మనస్సాక్షి తాకబడి వారి జీవితాల్లో మార్పు వచ్చియుంటుందని మన నిరీక్షణ. సార్దీస్‌లోని స్థానిక సంఘం సంఖ్యలో విస్తరించినట్టు రుజువు సూచిస్తుంది; గొప్ప సంఘ కట్టడం కట్టబడినట్టును, తరువాత సంవత్సరాల్లో పేరుపొందిన నాయకులు వచ్చినట్టును చరిత్ర చెప్పుతుంది. ఏదియెలాగున్నా, నేడు, అటు పట్టణానికిని యిటు సంఘానికిని – గతంలో ఉన్న మహిమ గతించిపోయింది. పట్టణానికి సంబంధించి శిథిలాలు మిగిలిపోయాయి,[40] స్థానిక సంఘపు జాడ కన్పించదు.

సార్దీస్ సంఘమంతటికి ఏమి సంభవించిందో మనకు తెలియకపోయినా,

నమ్మకమైయున్న ఆ కొందరికి ఏమి జరిగిందో మనకు తెలుసు: "తెల్లని వస్త్రములు ధరించినవారై" వారు యేసుతో కూడ నడుస్తారు (3:4)! "నమ్మకమైన ఆ కొద్దిమంది"లో చేరియుండుమని ఈ పాఠం సవాలు చేస్తుంది. టెక్సాస్‌లో ఓ చిన్న స్థానిక సంఘానికి ప్రసంగించుమని Frank Packను అడిగారు. ఆరాధన కార్యక్రమం ముగిసినతోడనే, ఒక వృద్ధురాలు ఆయనయొద్దకు వచ్చి "బ్రదర్ Pack, మేము చచ్చామని నీవను కుంటున్నావా? గత ఆదివారపు ప్రసంగీకుడు ఈ స్థానిక సంఘం చచ్చిందని" అన్నాడు. బ్రదర్ Pack జవాబివ్వకముందే, ఆమె తన పాదాన్ని గట్టిగా నేలకు తన్ని, "మేము చావలేదు! మరియు నేను బ్రతికినంత కాలం మేము చావము!" అని అన్నదట. ఆ స్థానిక సంఘం యొక్క ఆత్మ సంబంధమైన పరిస్థితి ఏదో నాకు తెలియదు. జీవం తునక మిగిలిన ఒక సభ్యురాలైనా కనీసం ఉంది. నీవు ఎక్కడ ఆరాధిస్తున్నావో ఆ స్థానిక సంఘం సజీవంగానే ఉందో చచ్చిందో నాకు తెలియదు, కాని ప్రభువును సేవించడంలో నీవు సజీవంగా ఉండ తీర్మానించుకో. తెల్లని వస్త్రములు ధరించి యేసుతో కూడ నడిచేలా నీ వస్త్రాలను కాపాడుకో![41]

---

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

ఈ స్థానిక సంఘానికి సంబంధించిన ప్రసంగపు పేర్లు దాని చచ్చిన స్థితిని నొక్కి చెప్తుతాయి: "సమాధుల దొడ్డిలోని సంఘం," "సమాధి రాయి ప్రాంతపు స్థానిక సంఘం," "జీవించావా లేక చచ్చావా," "బలహీనమైన సంఘం," "బ్రతికియుండియు చచ్చిన సంఘం." ఇతర పేర్లు అపవిత్రపరచుకొన్న వస్త్రాలపై నొక్కి చెప్పబడ్డాయి: "నమ్మకస్థులైన కొందరితో కూడిన అపనమ్మకమైన సంఘం," "కొందరు, డాంబికులు, మరియు బలపరచు ఒకడు," "నమ్మకస్థులైన కొందరిలో ఉండుము," "కొద్దిమంది నమ్మకస్థులనుబట్టి దేవునికి స్తోత్రము." "గత వైభవము ప్రస్తుత క్షీణ దశ" మరియు "దొంగవలె" అనునవి యితర వీలైన పేర్లు.

చచ్చిన, చస్తున్న సంఘముల లక్షణాలంటూ సార్దీస్ సంఘ ఉత్తరాన్ని Wayne Kilpatrick ఉపయోగించాడు.

---

సూచనలు

[1]సార్దీస్ తుయతైరాకు ఆగ్నేయంగా ఉంది. "ఆసియాలోని యేడు సంఘాలు, పత్మాసు ద్వీపం" యొక్క పటాన్ని చూడు. [2]మరొకటి లవొదికయ సంఘం. [3]సార్దీస్‌లో సంఘం ఎప్పుడు నాటబడిందో తెలియదు. పౌలు ఎఫెసులో పనిచేసినప్పుడు అది ప్రారంభింపబడి యుండవచ్చు (అపొ. 19:1, 8–10). సార్దీసులోని సువార్త మహా ఘనంగా వచ్చినట్టు 3వ వచనం సూచింపవచ్చు. [4]క్రీ.పూ. 546 చనిపోయిన Croesus లిడియా (Lydia) యొక్క చివరి రాజు. [5]"Croesus అంత ధనవంతుడని" నేటికిని వినియోగింపబడుతుంది. [6]ప్రమాణపు (ప్రామాణిక) నాణెములను యిచ్చిన తొలి పట్టణం సార్దీస్ దాని బరువును ప్రభుత్వపు స్టాంపుతో ముద్రించి గ్యారంటీ యిచ్చింది. [7]తమ్మును తప్పుగా నిరూపింపబడకుండునట్లు "ప్రేరేపింపబడిన" ప్రకటనలను తమ్మునుతాము కాపాడుకొనడానికి విగ్రహసంబంధమైన దేవోక్తులు అమల్లో ఉండేయి. [8]ఇది తిరిగి వంద సంవత్సరాల తదుపరి సంభవించింది. [9]William Barclay, *Letters to the*

*Seven Churches* (Philadelphia: Westminster Press, 1957), 84. [10]ఎఫెసు ఉత్తరంలో, ఏడు నక్షత్రాలను తన కుడిచేత పట్టుకొన్నట్టు తన్ను యేసు సూచించుకున్నాడు, కాని ఆయన సంఘముల మధ్య తనిఖీ చేస్తున్న సత్యంతో ముడివేయబడింది (2:1). 3:1లోని పూర్తి వర్ణన ప్రోత్సాహకరంగా ఉంది.

[11]ప్రకటన గ్రంథం, 1లోని 1:4 మీద నోట్సు చూడు. [12]ప్రకటన గ్రంథం, 1లో 1:16 మీద నోట్సు చూడు. [13]ఫిలదెల్ఫియ, లవొదికయ సంఘాల ఉత్తరాలలో యేసు తిరిగి అంటారు (3:8, 15). [14]నిన్ను గూర్చి జనులు తలంచేది కీర్తియని ఒక వ్యక్తి అన్నాడు, *శీలము* అనేది నీవు నిజంగా ఏమైయున్నావో అది. [15]భౌతిక మరణం దేహమునుండి ఆత్మ *వేరగుట* (యాకోబు 2:26 చూడు). [16]KJV "perfect" అని అన్నది. గ్రీకు మాటకు అర్థం "to be perfected" or "completed." [17]"నా దేవుడు" అని క్రీస్తు పలికినది అపొస్తలుడైన యోహాను రచనలలోనే, ప్రకటన లేఖకుడు యోహాను అనడానికి యిది యొక రుజువు. [18]ప్రారంభింపబడినది ముగించనవసరం ఉందనడానికి యిది కీలకమైన లేఖన భాగం. లోకంలోని కొన్ని ప్రాంతాల్లో మాటలమీద ఆటకు దీన్ని ఉపయోగించవచ్చు: వారికి *ప్రారంభించే* మనస్సుంది గాని చురుకుగా *ముగించడం* లోపించింది. [19]"వస్త్రములు" అనేవి వారి జీవితాలను సూచిస్తుంది. ఇలాటి ప్రయోగాలు బైబిలంతటిలో కన్పిస్తాయి (గలతీ. 3:27; ఎఫెసీ. 4:22, 24ల్లో వలె ప్రకటన 7:9). [20]KJVలో "మలినమైన" (defiled) తెలుగులో "అపవిత్రపరచుకొనిన" గ్రీకుకు మరి దగ్గరగా ఉంది. సార్దీస్ పట్టణం అవినీతికి పేరుగాంచినది, విగ్రహసంబంధమైన రచయితల మధ్య కూడా.

[21]J. W. Roberts, *The Revelation to John (The Apocalypse),* The Living Word Commentary Series (Austin, Tex.: Sweet Publishing Co., 1974), 47. [22]యూదా 23 చూడు. [23]Warren W. Wiersbe, *The Bible Exposition Commentary,* vol. 2 (Wheaton, Ill.: Victor Books, 1989), 577. [24]"CPR" stands for "cardiopulmonary resuscitation," a first-aid technique which provides artificial circulation and respiration to sustain life in a non-breathing person whose heart has stopped. Twenty to fifty percent of those whose hearts have stopped can be revived if CPR is begun promptly. [25]"మిగిలినవాటిని" – స్థానిక సంఘంలో సజీవంగా ఉన్న ఏదైనా వారి హృదయాల్లో మిగిలియున్న ఆత్మ సంబంధమైన జీవితపు రవ్వ, సత్యాన్ని గూర్చిన వారి జ్ఞానం, స్థానిక సంఘంలో సజీవులైయున్నవారు యితరులకు ఉద్దేశం కలిగించవచ్చు. [26]"జాగరూకుడవై" అని తర్జుమా చేయబడింది. గ్రీకులో వర్తమాన కాలంలో ఉంది, కార్యం కొనసాగించేలా సూచిస్తుంది: వారు "మేల్కొనడం" మాత్రమే గాక, మానక జాగ్రత్త కలిగి ఉండుటను సూచిస్తుంది. [27]దీన్ని 2:5తో పోల్చి చూడు. సార్దీస్ ఎఫెసు ఉత్తరాలకు పలు పోలికలున్నాయి. [28]"జ్ఞాపకము చేసికొని" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదానికి మనస్సులో ఉంచుకో అని అర్థం. [29]"గైకొనుచు" అని తర్జుమా చేయబడిన పదం వర్తమాన కాలంలో ఉంది – వీటిని కొనసాగించుమనే భావంతో. [30]దొంగవలె అని ఉపయోగించిన పదం వేరొక చోట ఆయన రెండవ రాకడ ఏ నరునికి తెలియదనే అర్థంతో నొక్కి చెప్పబడింది (మత్తయి 24:42–44; లూకా 12:39, 40; 1 థెస్స. 5:2, 4; 2 పేతురు 3:10). ప్రకటన 3:3లో "మారుమనస్సు పొందనివారిపై తీర్పు తీర్చుడానికి *పరిమితియైన* రాకడయై ఉంది" (Leon Morris, *Revelation,* rev. ed., The Tyndale New Testament Commentaries [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987], 76).


[31]ఆయన వచ్చినప్పుడు తానేమి చేయబోతారో యేసు గత ఉత్తరాల్లో తెలిపారు (2:5, 16). మారుమనస్సు పొందని సార్దీసీయులకు ఏ వివరాలు యివ్వలేదు. "నిర్వచింపక వదిలిపెట్టినందున వారి గతి భయంకరంగా ఉంటుంది" (Morris, 76). [32]తెలుపు పవిత్రతతో, ఆనందము, విజయంతో చేరియుంది. నమ్మకమైన కొందరు ముందుగానే పవిత్రులైయున్నారు. [33]ఒకరితో కలిసి నడవడం కలిసియుంటాన్ని, సహవాసాన్ని, అంగీకారాన్ని సూచిస్తుంది (ఆమోసు 3:3; ఆది. 5:22, 24; 6:9 చూడు). [34]"మానవాళికి కొన్ని లక్షణాలను దేవుని వాక్యం తెలుపునవి సంపూర్ణతను కాక సంబంధమును తెలిపేవిగా ఉన్నాయి" (James M. Tolle, *The Seven Churches of Asia* [Pasadena, Tex.: Haun Publishing Co., 1968], 62). Tolle రైటు అనడానికి ప్రకటన 5:2–4: విశ్వాసమంతటిలో సృజింపబడిన ఏ జీవియు "యోగ్యమైనది" కాదు. [35]ప్రకాశవంతమైన రంగు వస్త్రాలకు సార్దీస్ ప్రసిద్ధిగాంచింది. ఉన్నికి రంగువేయడం అక్కడనుండి వచ్చిందైయుంటుంది. [36]7:14 మీద తరువాత రచనలో చూడు. [37]ఉపయోగించే బైబిలు తర్జుమాలకు అనుకూలంగా వచనపు సంఖ్య మార్చవచ్చు. [38]విశ్వాస భ్రష్టత్వానికి అవకాశముంది. కాల్విన్ సిద్ధాంతాన్ని అంగీకరించేవారికి ఈ లేఖనంలో సమస్య ఉంటుంది. [39]లూకా 12:8, 9 చూడు. [40]దిగువ పట్టణంలోని శిథిలాలలో సమాజమందిరం, వ్యాయామశాల, దేవాలయం అనే ప్రాచీన విషయాలు తెరువబడ్డాయి.

[41]ఆత్మ సంబంధమైన ఇన్‌వెంటరీ తీసికొనేలా శ్రోతలకు సవాలు వేసే ఆదర్శమైన పాఠమై ఉంటుంది. స్థానిక సంఘమంతటిపై నేరం మోపింది (3:1) వారికి వర్తించినట్టయితే, క్రీస్తు హెచ్చరికలకు లోబడమని చెప్పు (3:2, 3). అందరు జయించువారై ఉండాలని చెప్పు (3:5).

---

## రివ్యూ మరియు చర్చకొరకైన ప్రశ్నలు

1. మెప్పుపొందని రెండు స్థానిక సంఘాలేవి?
2. సార్దీస్ పట్టణానికి సంబంధించిన ఏ మూడు లక్షణాలు సార్దీస్ సంఘ విషయంలో నిజం?
3. "ఏడాత్మలు" ఏవి (లేక ఎవరు)?
4. "జీవించుచున్నారన్న పేరు" మాత్రమున్నదిగాని నీవు మృతుడవే అని సార్దీస్ సంఘాన్ని అనడంలో యేసు భావన ఏమైయుంది?
5. ఏ విషయంలో వారు "చచ్చినవారైయున్నారు"?
6. ఈ పాఠంలో ఆత్మ సంబంధమైన నాలుగు సూచనలు యివ్వబడ్డాయి. పేర్కొనుము.
7. "నీ క్రియలు నా దేవునియెదుట సంపూర్ణమైనవిగా నాకు కనబడలేదు" అంటే అర్థమేమి? నీవు హాజరయ్యే స్థానిక సంఘపు క్రియలు సంపూర్ణమైనట్టు నీవు తలంచుచున్నావా? మీరేదైనా మంచి పనులు ఆరంభించి వాటిని కొనసాగించడం లేదా?
8. ఈ పాఠంలో హింసింపబడే ప్రస్తావన ఎందుకు లేదో ఆలోచించావా?
9. సంఘం ఉజ్జీవింపజేయబడాలంటే ఏమి చేయాలి?
10. "అపవిత్రపరచబడిన" "వస్త్రాలనడంలో" యేసు అర్థమేమి? క్రైస్తవుడు లోకానికి భిన్నంగా జీవించవలెనా?
11. నీవు ఆరాధించే స్థానిక సంఘంలో "నమ్మకమైన కొందరున్నారా"? నీవు వారిలో ఒకడివా?
12. బద్ధకాన్ని, మాట నిలకడలేని తనాన్ని జయించి వచ్చేవారికి ప్రభువు ఇచ్చిన వాగ్దానం ఏమిటి?
13. "జీవగ్రంథమంటే" ఏమిటి? జీవగ్రంథంలో నీ పేరు వ్రాయబడడం ఎంత ముఖ్యం? ఆ రికార్డులో నీ పేరు వ్రాయబడడానికి ఏమి చేయాలి? అందులో నీ పేరు నిలిచియుండాలంటే నీవేమి చేయాలి?




**దీప స్తంభముల మధ్య సంచరించు యేసు దర్శనం**
**(1:13–3:22)**